భారతి

# కుక్క — కాటుకు చెప్పుదెబ్బ

శ్రీ వెంపటి నాగభూషణం గారు

౧

"పలుకు, పలుకు, అంభా పలుకు
జగదంభా" పలుకు
పలుకు పలుకు
అంభా పలుకవే
జగదంభా" పలుకవే
కంచికామాక్షీ పలుకవే
మధురమీనాక్షీ పలుకవే
కాశీవిశాలాక్షీ పలుకవే

"వెళ్ళు, వెళ్ళు" అన్నది వాకిట్లో ముగ్గులేస్తున్న అమ్మన్న.

"మంచి మాటనే సెప్తా నమ్మా.
నీవు తలసిన కార్యం నాకు తెలుసమ్మా
ఎంతోకాలమో సెపు తానమ్మా
అంభా పలుకవే
జగదంభా పలుకవే
నీమనస్సులో సంగతి సెపుతానమ్మా
మంచిమాట యిది యినవమ్మా.

"వెళ్ళబ్బాయీ; వెళ్ళమంటే నీకు కాదూ? — వెళ్ళు."

"ఇంత పిడికెడు బిచ్చం పెట్టమ్మా. తల్లీ, మహాలచ్చిమివి. నూరేళ్ళు వర్ధిల్లాలి..."

"ఇప్పుడేమీ ముష్టి, అబ్బాయీ, ఊరు తెల్లవారకముందే గిలకవాయిస్తూ తయారైనావు; వెళ్ళు."



అని అమ్మన్న అనేసరికి, ఆ బుడబుడక్కలవాడు కళ్లు కొంచెం పెద్దవిచేసి,గిలకవాయిస్తూ, మళ్లీ ప్రారంభించాడు.

"పెళ్లి, పెళ్లి, పెళ్లమ్మా, తల్లీ
నీ కీయేడు పెళ్లి అవుతుందమ్మా, తల్లీ
పలుకు, పలుకు, అంభా పలుకు
జగదంభా పలుకు,
యీయేడు యివాహ మవుతుందమ్మా తల్లీ,
మంచి గొప్ప మొగుడొస్తాడమ్మా తల్లీ,

"ఆ, ఏమిటబ్బాయి, అది? జాగ్రత్తగా మాట్లాడు."—అన్నది అమ్మన్న కొద్దిగా, భయంతో, కోపంతో....

అదివిని, బుడబుడక్కలవాడు గిలకవాయించడంమానేసి, యిట్లా అన్నాడు.

"అమ్మా, నాకు జ్యోతిషం వచ్చు. మీ ముఖం చూచేసరికి, మీకింకా పెళ్లికానట్టు, యీ యేడు మీకు తప్పక పెళ్లి అయేటట్టు, మంచి, చక్కనిభర్త లభించేటట్టు, నాకు కనపడ్డది. నిజంగా..."

ఈమాటలు వినేసరికి అమ్మన్నకు ఆలోచన ప్రారంభమైంది. ఆలస్యం చేయకుండా, యిట్లా ప్రశ్నించింది.

"ఏమబ్బాయ్ నకు జ్యోతిషం, తెలుసా?"

"తెలియకేమమ్మా, బాగా తెలుసు."

"అయితే, నువ్వు యిందాక నావిషయంలో చెప్పినవన్నీ నిజమవుతాయా?"

"అనుమాన మెందుకమ్మా. ఒక కానీ యీ తాటాకుల పుస్తకంలో యెక్కడో అక్కడ వుంచండి, అప్పుడు నిజం తెలుస్తుంది."

వెంటనే, అమ్మన్న కొంగునవున్న డబ్బుల మూటవిప్పి, ఒక కానీతీసి పుస్తకంలో ఒక చోట పెట్టింది. ఆగుర్తుప్రకారం తీసి, ఆబుడబుడక్కలవాడు నవ్వుతూ "చూచారా, అమ్మా, నేచెప్పినవన్నీ పూర్తిగా నిజమే. మీకీ సంవత్సరం, బహుశా మాఘమాసంలోనే, పెళ్లి అవుతుంది. మంచి, చక్కని, చదువుకున్న భర్తవస్తాడు" అన్నాడు.

అమ్మన్న విని వూరుకుంది.

"అమ్మా, మీ అదృష్టం. ఒక పాత గుడ్డ దయచేయించండి అమ్మా, మీ గులాబు వాడిని. పోతాను".

"ఏయ్, అబ్బాయీ, యిప్పుడు పాత గుడ్డలేమీ లేవుగాని, యీ డబ్బులు తీసుకు వెళ్లు" అని అర్ధపావలా బిళ్ల వాడికిచ్చింది. వాడు దాన్ని తీసుకొని-"మాతల్లి, మాఅమ్మ, మంచితల్లి, మాలచ్చిమి. పది కాలాలపాటు కుంకుమ రాచుకొని తిరుగమ్మా, తల్లీ" అని దీవిస్తూ వెళ్లిపోయాడు.

శివావధాని గొప్ప అగ్రహారీకుడు. గ్రామంలో మంచి పలుకుబడి గలవాడు. ఏడాదికి సుమారు పాతికవేలరూపాయల రాబడి. మంచివాడనికూడా పేరు పొందాడు. ఆయన భార్య చనిపోయి చాలాకాలమైంది. కాని మళ్లీ వివాహం చేసుకోకుండా, కూతురు అమ్మన్నను గారాబంతో పెంచుతూవున్నాడు. అమ్మన్నంటే శివావధానికి ప్రాణం. కూతు

గిరిరావు అప్పుడే షికారునుంచి వచ్చి తోటలో చల్లగాలికి తిరుగుతున్నాడు. కొన్ని చంద్రకాంతపువ్వులు కోసి, అవిఅమ్మన్నకిస్తే బాగుంటుందా అని ఆలోచిస్తుండగా, "గిరీ, గిరీ." అని శివావధాని లోపలినుంచిపిల్చాడు. ఆపువ్వు లక్కడే విడిచి, మేనమామ దగ్గర కెళ్లాడు. శివావధాని ద్వారాన్నిపట్టుకు నిల్చున్నాడు. గిరిరావురాగానే, అతని వంకచూచి, వూరుకున్నాడు. అప్పుడతని ముఖంలో కొంచెం విషాదచిహ్నాలు కనపడ్డాయి. అదిచూచి గిరిరావు అడిగాడు—"ఏమిటి, మామయ్యా, అట్లావున్నావు?" వెంటనే, శివావధాని, లేని ధైర్యం తెచ్చిపెట్టుకొని, యిట్లా అన్నాడు. "గిరీ, నీతో, అతికఠినమైనసంగతి ఒకటి చెప్ప వచ్చారా? చెప్పడానికి నాకునోరు రాకుండా వుంది."

"ఫరవాలేదు. చెప్పు, మామయ్యా."

"నీకు అశుభం..." అని అనుమానంతో ఆగాడు.

"ఫరవాలేదు, చెప్పు పూర్తిగా."

"మరి, అమ్మన్న నిన్ను పెళ్లిచేసుకోదట!"—అని ఒక వెర్రిచూపు చూశాడు.

గిరిరావు, తొణకకుండా, బెణకకుండా "ఎందుకని?" అన్నాడు.

"ఎందుకనేమిటి? దానిముఖం చెప్పితే వినలేదు. నయానాభయాన కూడా చెప్పాను. కాని లాభం కనబడలేదు. కారణం స్పష్టంగా చెప్పదు. దానికి అట్లా తోచిందట. అమ్మా, తల్లీ అన్నాను. బ్రతిమాలాను; బాగుండదన్నాను; పరువు నష్టమన్నాను; సిద్ధాన్నమన్నాను. కాని యెన్నిచెప్పినా ప్రయోజనం లేకపోయింది. "నేనుచేసుకోను" అని మొండిపట్టు పట్టింది. తల్లిలేనిపిల్ల; దానిమనస్సు యెక్కడ నొచ్చుతుందో అని నేను కొంచెం వెనుకాడుతాను. ఏమో పోనీ, దానికర్మం దానిది........"

"అయితే ప్రత్యేక కారణం యేమీ లేదా?"

"ప్రత్యేకమేముందీ. దాని అంతర్వాణి అట్లా చెప్పిందట. పోనీ, కావలిస్తే నీవుగూడా దాన్నికలసికొని ఒకసారి మాట్లాడి చూడు, ఏమైనా లాభ ముంటుందేమో?"

"అబ్బే, లేదండీ. ఈ విషయంలో నేనింకా అల్లరి చెయ్యదలచుకోలేదు. నాత్రోవను నేను పోతాను. కాని అమ్మన్న నాకు చేసిన ద్రోహాన్నిమాత్రం నేనెప్పుడూ మరచి పోలేను.......అంటూ గిరిరావు వెళ్లడానికి లేచాడు.

"గిరీ, నాయనా! నేనేమి చెయ్యనురా. ఇంత పెంకెపిల్లని నేనెప్పుడూ అనుకోలేదు. మావంశానికంతా కళంకంతెచ్చే టట్టుంది... పోనీ నువ్వు......"అని శివావధాని యింకేమేమో అంటూండగానే, గిరిరావు వినిపించుకోకుండా, తిరిగిచూడకుండా, వెళ్లాడు.

## ౪

సంగతులన్నీ సరిగావుంటే, పెళ్లి జరగవలసినదినం అది. ఆవిషయం జ్ఞాపకంరావడం చేత శివావధాని విచారంగా వున్నాడు. ఇంతట్లో పొరుగింటి పున్నయ్య ఒకయువకుని

కావాలిగనుక, జానకిరావుతో చెలిమి చేయడం మొదలుపెట్టింది అమ్మన్న. కాని అతను చాలాక్లుప్తంగా, మితంగా మాట్లాడేవాడు. అడిగినమాటకు జవాబు చెప్పేవాడు అంతే. అమ్మన్నకేమీ స్వాధీనమయ్యేటట్లు కనబడలేదు. అతనితో కులాసాగా మాట్లాడాలని అమ్మన్న యెన్నోసార్లు ప్రయత్నించింది. కాని వ్యర్థమైంది... జానకిరావు శివావధానిగారింట్లోనే భోజనంచేసి, అక్కడేనిద్రించేవాడు. సాధారణంగా యెల్లప్పుడూ అమ్మన్న అతన్ని చూస్తూనేవుండేది అంతకంతకు అతని ముగ్ధమోహన కళ్యాణమూర్తి అమ్మన్నను ముగ్ధురాలినిగా చేస్తోంది అతనియందుఆమెకు దినదినం ప్రేమ హెచ్చింది. అతనుమాత్రం ఆవిషయమే తలచేవాడు కాడు. ప్రేమఅంటే యేమిటో తెలియనట్టుగా నటించాడు. ఏదో మిషమీద అమ్మన్నే పలుకరించేది. అప్పుడు మాటకుమాట చెప్పేవాడు కన్నెత్తకుండా. అతను, తనను తిరిగి ప్రేమించడం లేదనేసంగతి తెలిసి, అమ్మన్న చాలాఖిన్నురాలైంది. కాని ఏమిచేస్తుంది?...ఇట్లా నెల గడిచింది. అమ్మన్నకు అతనిమీదప్రేమ అంతకంతకు పొరలింది. వెనకెప్పుడో బుడబుడక్కలవాడు చెప్పిన జ్యోతిషం అనుదినం ఆమెచెవులలో ప్రతిధ్వనిస్తోంది. అదే ఆమెకళ్లకు ప్రత్యక్షంగా కనబడుతోంది. "ఇదుగో, జానకీరావే, నేను యిదివరకు చెప్పిన భర్తయితడే"—అని ఆబుడబుడక్కలవాడు గిలకవాయిస్తూ చెప్తున్నట్టు ఆమెకు స్ఫురించింది...కాని, జానకిరావుమాత్రం యేమీ తెలియనట్టుగా, యెందులోనూ జోక్యం కలుగజేసుకోకుండా, కాలం గడుపుతున్నాడు.

అమ్మన్న ఆవేదన హెచ్చింది. ఆమెప్రేమ వాహిని కట్టలు తెగబడి ప్రవహించింది... ఒకనాడు భోజనముందర సంగతంతా, తండ్రి చెవులో చెప్పింది. ఈఆలోచన శివావధానికి, జానకిరావుని చూడడంతోనే కల్గింది. కాని, కొమార్తె యేమంటుందో అని తటస్థంగా వూరుకున్నాడు. ఇప్పుడు ఆమే యిష్టపడ్డది. అందుకని శివావధానికి సంతోషమైంది. అంత మంచి, వినయవిధేయుడు, సద్గుణవంతుడు, రూపసి, విద్యావంతుడు, తనఅల్లుడు కాబోతున్నాడని అతను వువ్విళ్లూరాడు...ఆవిషయం జానకిరావుతో మాట్లాడడానికి స్థిరపరుచుకొన్నాడు. రాత్రిభోజనమైన తర్వాత, శివావధాని, జానకిరావు వాకిట్లో అరుగుమీద తాంబూలం వేసుకుంటూ, కూర్చున్నారు. మాటల ధోరణిలో శివావధాని, జానకిరావు పెళ్లిప్రశంస యెత్తాడు. దానికతడిట్లా అన్నాడు.

"పెళ్లికేముందీ ఎక్కడైనా మంచిసంబంధం వస్తే తప్పుతుందా యేమిటి?

"అయితే, యిప్పుడు పెళ్లికిసిద్ధంగా వున్నావన్నమాటే?

"కాని, మీదగ్గరకువచ్చి కనీసం నెలైనా కాలేదు. ఇప్పుడువివాహం అయితే, మిమ్మల్ని వదిలేసివెళ్లవలసివస్తుంది. అదినాకిష్టంలేదు..."

"నన్ను యెట్లావిడుస్తావు?

"అవును. మరి, వేరేకా[illegible] పెట్టినట్లయితే?"

"వేరేకాపురం లేకుం

వుండు.

"అదెట్లాగండీ?

"ఎట్లాగేమిటి? మాయింటిఅల్లుడవైతేసరి!

"ఏమోనండీ, మీరుచెప్పేది సరిగా తెలియడం లేదు.

"ఏమీ లేదు. మా అమ్మన్న నిన్ను ప్రేమించింది - అందుకు నీవు యిష్టపడితే వివాహం చేస్తాను"—

జానకిరావుకు చిరున వ్వొచ్చింది. కాని వెంటనే ఆపుకుని ఆలోచనామగ్నుడైనాడు. కొంచెంసేపు నిశ్శబ్దంగా వున్నాడు.

శివావధాని అడిగాడు, అప్పుడు—"ఏం, జానకిరావ్రూ; ఇంత ఆలోచన దేనికి సరేనంటే సరిపోయేదానికి? శుభం; ఏమంటావు?"

"నేను యేమనడానికీ శక్తిలేనివాణ్ని. ఇక్కడికి, సుమారు క్రోసెడుదూరంలో మా చుట్టాలున్నారు. వారినిసలహా అడిగి, మీకు జవాబు చెప్తాను." అన్నాడు, జానకిరావు.

"సరే" అని తల వూపాడు అవధాని.

తెల్లవారు జామునే లేచి, జానకిరావు, అత్తని బంధువులయింటికి ప్రయాణమైనాడు. తిరిగి సాయంకాలం నాలుగుగంటలకు వస్తానని చెప్పాడు.

౫

జానకిరావు వెళ్లినప్పటినుంచి, అమ్మన్న, తండ్రి మిక్కిలి సంతోషంగావున్నారు. అతను తిరిగివచ్చి 'సరే' అంటాడుగదా అని ఉప్పొంగిపోయినారు...

సాయంత్రమైంది. శివావధాని వాకిట్లో సోద కూర్చున్నాడు. అమ్మన్న మంచి దుస్తులు ధరించి, విలువగల నగలుపెట్టు బాగా ముస్తాబుచేస్కొని ప్రణయోవేచివుంది. ఇదిగో వస్తాడు, అదిగో వస్తాడుఅని అనుకుంటూ వారు కాలం జరుపుతున్నారు. ఇంతలో రోడ్డు చివర జానకిరావు గోచరమైనాడు. అతనితో గూడా యెవరో స్త్రీ వున్నది. వారికి ముందుగా, తోపుడుబండిలో పిల్లని కూర్చోపెట్టి, నౌకరు నడుస్తున్నాడు...బహుశః ఆస్త్రీ జానకిరావు బందుగురాలు, పెళ్ళికొమార్తెని చూడవస్తోంది అనుకున్నారు శివావధాని, అమ్మన్న. వారంత నెమ్మదిగా యింటికి చేసుకున్నారు. వారందరిని ఆదరించి కూర్చోమన్నాడు, యింటియజమాని. అంతాకలసి తివాసీ మీద కూర్చున్నారు—శివావధాని, జానకిరావు ఒక దిక్కున; అమ్మన్న, క్రొత్తగా వచ్చినస్త్రీ మరొకదిక్కున;.

"జానకిరావ్రూ, నీవు వెళ్లిన పని యేమైంది?" అంటూ శివావధాని సంభాషణ ప్రారంభించాడు.

జానకిరావు వెర్రినవ్వు నవ్వుతూ "ఆమె నడగండి" అని స్త్రీ వైపు చూపాడు.

"అయితే, ఆమె నీకేమికావలె?

"ఆమెయా?— నాభార్య, ఇందుమతి. ఆచిన్నపిల్ల నాకొమార్తె, మనోరమ" ఆకస్మికముగా కల్గిన ఆశాభంగముతో, అమ్మన్న నివ్వెరబోయి, నిట్టూర్పువిడిచి, తండ్రి చేతులలోకి జరిగింది. ఆసంధిగ్ధ సమయంలో, విషాదావస్థలో, ఆఉత్కృష్ట ముహూర్తంలో, "అమ్మన్నా, వియోగదుఃఖ మెట్లుండునో తెలిసిందా?, నీవు చేసిన ద్రోహానికి, యిది ప్రతిద్రోహం. ఈకపట నాటకానికంతా నేనేసూత్రధారుణ్ణి— ఇప్పు డేబుడబుడక్కలవాడు వస్తాడోరమ్మను, అడ్డం—" అంటూ యెక్కడనుండో, మేనల్లుడు గిరిరావువచ్చి అందరూ ఆశ్చర్యపడేటట్లుగా, అన్నాడు.